


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

మంగళవారం 24, సెప్టెంబర్ 2024 పేజీలు : 2

# రైతుల సంక్షేమం అజెండాగా ప్రజా ప్రభుత్వం కృషి




- రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- రైతుల పూర్తి ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి పంటల బీమా పథకం అమలు..
- మద్దులపల్లి మార్కెట్ పూర్తి చేసేందుకు 20 కోట్లు మంజూరు..
- రైతుల సంక్షేమమే లక్ష్యంగా మార్కెట్ కమిటీ పని చేయాలి..
- వరద బాధితులకు సంపూర్ణ సహాయం అందించే దిశగా చర్యలు..
- అక్టోబర్ నెలలో నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం..
- నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు..

**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్):** రైతుల సంక్షేమం అజెండాగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుం దని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు అన్నారు. సోమవారం మంత్రులు నేలకొండపల్లి లో నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రుల సమక్షంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడుగా నియమించబడిన సీతారా ములు, ఉపాధ్యక్షులుగా నియమితులైన సురేష్, ఇతర పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ

మిగతా2 లో..





## ఒక్క గజం కూడా వదలం

- ప్రభుత్వ స్థలాల విషయంలో ఎంత పెద్ద వారినైనా ఉపేక్షించేది లేదు
- పోలీసు వారి సహకారంతో రాబట్టేలా చర్యలు
- అర్హులైన పేదలందరికీ రేషన్, హెల్త్ కార్డులు
- వైద్య, విద్యా వ్యవస్థలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- త్వరతగతిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంపిక
- అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా అధికారులు పనిచేయాలి
- ఇల్లెందు నియోజవర్గంలో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన ,పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

2లో..

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



2లో..

**ఖమ్మం /తల్లాడ ( అక్షరంన్యూస్):** ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్, జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్, విధులకు వైద్యులు, సిబ్బంది సకాలంలో హాజరు కావాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. ఓ.పి., ఫార్మసీ, తల్లి పాల కేంద్రం, వార్డులు పరిశీలించారు. రోగులతో మాట్లాడి, అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- సీజనల్ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి.. అదనపు కలెక్టర్
- జిల్లా ప్రధాన ఆసుపత్రి తనిఖీ చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్.

### మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి

## మెరుగైన జీవితాన్ని గడపాలి



- ఇద్దరు సిపిఐ మావోయిస్ట్ పార్టీ అజ్ఞాత దళ , ఒక మహిళా కొరియర్ అరెస్టు
- ప్రజల తరపున పోరాడి నిర్మాణాత్మక రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలి
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ అక్షరం న్యూస్:** నిషేధిత మావోయిస్టులు, దళ సభ్యులు లొంగిపోయి ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల తరపున పోరాడి నిర్మాణాత్మక రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం 10:50 గంటల సమయంలో చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని దానవాయిపేట గ్రామ శివారులో వాహన తనిఖీలు చేస్తుండగా వరంగల్ నుండి వైద్య చికిత్సలు చేయించుకుని

మిగతా2 లో..

